తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
29 సెప్టెంబర్ 2025
Follow :



# బతుకమ్మకు ప్రాణం

## పండుగ వాతావరణంలో అంబర్ పేట బతుకమ్మకుంట ప్రారంభం

- ప్రజలకు అంకితం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- చెరువులో బతుకమ్మలు వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (జనం సాక్షి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మించిన బతుకమ్మ కుంటను ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. అంబర్ పేటలో కబ్జాలకు గురైన బతుకమ్మ కుంటను స్వాధీనం చేసుకున్న హైడ్రా.. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఆదివారం మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు, వేల మంది ఆడపడుచులు, కార్యకర్తల కోలాహలం నడుమ కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ కుంటను ప్రజలకు అంకితం చేశారు.

➤లోపలి పేజిలో






## భవిష్యత్ తరాల కోసం భారత్ ఫ్యూచర్ సిటీ

- ప్రపంచ దేశాలు ఫ్యూచర్ సిటీ వైపు చూడాలి
- ఫ్యూచర్ కోసమే భారత్ ఫ్యూచర్ సిటీ
- ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు
- ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్
- ప్రపంచ వ్యాపార కేంద్రంగా ఫ్యూచర్ సిటీ... సీఎం రేవంత్ రెడ్డి



8

## దేవి శరన్ నవరాత్రి ఉత్సవాల ముఖ్య అతిధులుగా హాజరైన చామకూర మల్లారెడ్డి

8



## దేశానికి స్వయం సేవలు అందించడంలో ఆర్ఎస్ఎస్ ముందుంటుంది



**రాజేంద్రనగర్, సెప్టెంబర్28 (జనంసాక్షి):** మన హిందూ ధర్మాన్ని రక్షించ డంలో , దేశానికి స్వయం సేవలు అందించడంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందు వరుసలో ఉంటారని ఆర్టీసీ రిటైర్డ్ కంట్రోలర్ ఎద్దుల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ పాఠశాల ఆవరణలో ఆజాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్త చార్మినార్ బాగ్ బౌద్ధిక్ ప్రముక్ రాచమల్ల నిఖిల్ రాజ్ హాజరయ్యారు.ఎద్దుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 1925 సంవత్సరంలో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. శతాబ్ది ఉత్సవంలో ప్రతి కార్యకర్త ప్రతి హిందువు ఇంటికి వెళ్లి పంచ పరివర్తన్ ముఖ్య ఉద్దేశాని వారికి తెలియజేసి హిందూ శక్తిని ఐక్యతన నిరూపించాలని కులాల ఆధారంగా హిందూ సమాజాన్ని విడదీసే కుట్ర జరుగుతుందని వాటిని అడ్డుకునాలని కోరారు.ఈ కార్యక్రమంలో బస్తికి చెందిన స్వయం సేవకులు సుజీవన్ రెడ్డి, శ్రీకాంత్, భరత్ ఉదయ్, బాలక్రిష్ణ రెడ్డి, అజయ్, రాకేష్, బస్తి పెద్దలు కార్య కర్తలు పాల్గొన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో.... రాష్ట్రీయ స్వయ ంసేవక్ సంఘ్ 100వ వార్షికోత్సవాలు మైలర్ దేవ్ పల్లి నగర్ బాబుల్ రెడ్డి నగర్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాజు స్వామి పాల్గొన్నారు.

## శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ డివిజన్ లోని రాజప్ప నగర్ లో కాలనీవాసులు ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ లోని ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ప్రధాన కార్యదర్శి బందారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు డాక్టర్ అప్పారావు, బిజెపి నాయకులు సురేష్, మధుసూదన్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్, పాల్గొన్నారు.

## బీసీలపై రెడ్డి జాగృతి సంస్థ కుట్ర

- షాద్ నగర్‌లో బీసీ జేఏసీ నేతల నిరసన



**షాద్ నగర్ (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ తొమ్మిదిని ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి సంస్థ హై కోర్టులో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తగ్గించాలని వేసి న పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ బహుజన నేతలు ప్లకార్డులు చేతపట్టుకొని రెడ్డి జాగృతి సంస్థ కు వ్యతిరేకంగా నినాదాలు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ (ఈడబ్ల్యుసి) కోట పది శాతం విద్య ఉద్యోగాల్లో పెంచినప్పుడు దానిని బీసీలు ఎప్పుడూ కూడా వ్యతిరేకించలేదు కానీ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయంపై రెడ్డి జాగృతి సంస్థ కోర్టుకు వెళ్ళడంలో అంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు వెంటనే ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని కోరారు అదేవిధంగా బిసిలకు విద్య ఉద్యోగాల్లో రాజకీయాలలో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు సమాజంలో రెండు వర్గాల మధ్య అలజడి సృష్టించే విధంగా పూనుకుంటున్న రెడ్డి జాగృతి సంస్థ ను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ బహుజన నేతలు టీజీ.శ్రీనివాస్ రవీంద్రనాథ్ అర్జునప్ప నర్సింలు గౌడ్ కరుణాకర్ చంద్రశేఖరప్ప వెంకటేష్ శంకర్ శ్రీను నర్సింలు నరేష్ రామలింగం శేఖర్ గౌడ్ కృష్ణ బిజిలిసత్యం పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్టపరిహారం ఒక ఎకరా 25 వేలు ఇవ్వాలి

- ఇండ్లు కూలిపోయిన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్



**తాండూరు సెప్టెంబర్ 28(జనంసాక్షి):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరి హారం ఒక ఎకరాకు 25 వేలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తాండూరు పట్టణం సిపిఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భారీ వర్షాలకు నష్టపోయిన రైతులని నష్టపరిహారం ఒక ఎకరాకు 25 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఇండ్లు కూలిపోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. భారీ వర్షాలకు తాండూర్ డివిజన్ గ్రామాలలో పంటలు పత్తి, పెసరు, మినుము, కంది ,వరి, ఉల్లినారు, పంటలు నష్టపోయి నటువంటి రైతులకు నష్టపరిహారం ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు కూలిపోయి నటువంటి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వలన చిలక వాగు తాడూరు పట్టణంలో సక్రమంగా నిర్మించకపోవడం, అక్రమాలకు కబ్జాలకు గురైనందుకు పేదల ఇండ్లకు నీరు భారీ వర్షాల కారణంగా అనేక ఇళ్లలకు నీరు వచ్చి పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఇండ్లల్లోకి భారీ వర్షం నీరు వచ్చినందుకు వారికి పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. కబ్జాల గురైనటువంటి చిలక వాగుని కబ్జాదారుల నుండి ప్రభుత్వం వెంటనే విడిపించి డ్రైనేజీ నిర్మించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తాండూర్ నియోజకవర్గంలో ని గ్రామాలలో అనేకమంది పేద రైతులు భారీ వర్షాల కారణంగా ఎకరాల పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక గ్రామాలు నీట మునిగినటువంటి పరిస్థితి ఏర్పడింది .పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా ఇండ్లు కూలిపోయినటువంటి రైతులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. అధికారులు పంట నష్టపోయిన రైతులకు ఇండ్లకు కూలిపోయిన పేద ప్రజలకు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు నష్టపరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరదలకు పాడైపోయిన రోడ్లన్నీ వెంటనే బాగు చేయాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంట నష్టపోయిన రైతులని ఇల్లు కూలిపోయిన పేద ప్రజలను అందరిని సమీకరించి పెద్ద ఎత్తున తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. భారీ వర్షం కారణంగా అనేక గ్రామాలు తాండూరు నియోజకవర్గం లో భారీ వర్షం నీరు కారణంగా నీటి మునిగిన పరిస్థితి ఏర్పడింది .తాండూర్ పట్టణం, తాండూర్ మండలం సంగెంకలాన్ , వీరేశెటి పల్లి, బషీరాబాద్ మండలం జీవనిగి గ్రామాలని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వారికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, జైపాల్ ,సతీష్ ,మల్లేష్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి కరుణా మందిరంలో ఘనంగా మహా చండీయాగం



**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 28, (జనంసాక్షి) :** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమామల సాయి విహార్ కాలనీలోని శివ సాయి కరుణామందిరం సాయిబాబా దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ యాగంలో దంపతులు కుటుంబ సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పరంకుషా రావు ఆధ్వర్యంలో బాలాచార్యుల నేతృత్వంలో మహా చండీయాగం జరిగింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా చండీయాగం జరగడంతో భక్తులు భక్తి భావంతో పూజలు చేశారు. అనంతరం బాలాచార్యులు మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో వెల్లివిరియాలని ఆశీర్వదించారు. సంతానం లేని వారికి సంతానం, విద్యా ఉద్యోగం కలుగుతుందని, ఉన్న కష్టాలన్నీ తొలగిపోతాయని, ఇక్కడ కోరుకున్న కోరికలన్నీ అమ్మవారి అనుగ్రహంతో నెరవేరుతాయని తెలిపారు.దేవాలయ చైర్మన్ పరంకుషా రావు మాట్లాడుతూ.. ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## నాగారం మున్సిపల్ మహిళా కార్మికులకు చీరల అందజేసిన తల్లారి ఫౌండేషన్



**కాప్రా, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** తాళ్లూరి ఫౌండేషన్ తల్లూరి మంజు ల,శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రమా సహిత సత్యనారాయణ స్వామీ, శ్రీ షిర్డీ సాయిబాబా శ్రీ పోచమ్మ దేవస్థానం, సత్యనారాయణ కాలనీ ,నాగారం మున్సిపాలిటీ 45 మంది మహిళా సిబ్బందికి చీరలను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సి పల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, దేవ స్థాన చైర్మన్ సాయి సత్యనారాయణ హాజరై మహిళా సిబ్బందికి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్య హరగోపాల్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్,పవన్ కుమార్,వేదవతి, కమిటీ సభ్యులకు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ డ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్(జనంసాక్షి):** దళితుల అభ్యున్నతి సంక్షేమం కోసం అంబేద్కర్ నూతన భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మాజీ డిప్యూటీ మేయర్ పులపల్లి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్ గ్రామంలో జరుగుతున్న నూతన అంబేద్కర్ భవన నిర్మాణ పనులను ఆయన అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు చరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా ఆధునిక అంగులతో తీర్చిదిద్దాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిలకనగర్ ,ఉప్పల్ డివిజన్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలకనగర్ డివిజన్,శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ,గణేష్ నగర్ కాలనీ ,ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని , ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత మన మనుగడకు భద్రత

- "చేయి చేయి కలుపుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం
- చీపురుపట్టు చెత్తను నెట్టు ... స్వచ్ఛ భారత్ నీ పట్టు అదే దేశానికి తొలిమెట్టు
- మదకద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు
- జాతీయ సేవ పథకం ప్రత్యేక శిభిరం విద్యార్థుల అవగాహన ర్యాలీ




**తాండూరు సెప్టెంబర్ 28(జనంసాక్షి):** తాండూరు మండలం జినుగర్తి గ్రామంలో ఆదివారం ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రొఫెసర్లు డా. నవీన్ కుమార్, డా. కల్పన, డా. శేఖర్, డా. అర్చన మరియు ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రాజవర్ధన్ మార్గదర్శకత్వంలో జినుగుర్తి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.గ్రామంలోని అన్ని వార్డులలో ఈ ర్యాలీ కొనసాగిస్తూ విద్యార్థులు ప్రజల్లో చైతన్యం కలిగించే నినాదాలు చేశారు: పరిసరాల పరిశుభ్రత మన మనుగడకు భద్రత,చేయి చేయి కలుపుదాం పర్యావరణాన్ని కాపాడుదాం,చీపురుపట్టు చెత్తను నెట్టు ,స్వచ్ఛ భారత్ నీ పట్టు అదే దేశానికి తొలిమెట్టు,మదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అంటూ నినాదాల ద్వారా విద్యార్థులు గ్రామస్తులను పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యవంతులను చేసి, మద్యం మరియు మాదక ద్రవ్యాల వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని ప్రోత్సహించారు. విద్యార్థుల ఉత్సాహ భరితమైన భాగస్వామ్యం గ్రామంలో సానుకూల ప్రభావాన్ని చూపించింది.తరువాత, ఏకలవ్య కాలేజీ పరిసర ప్రాంతంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి పార్థెనియం నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలను శుభ్రపరిచి, శుభ్రమైన, పచ్చదనంతో నిండిన, ఆరోగ్య కరమైన వాతావరణాన్ని కాపాడాలని సందేశాన్ని వ్యాప్తి చేశారు.

# పాఠశాలలు బాగుంటేనే విద్యార్థులు చదువుల్లో రాణిస్తారు

- నందిగామ పాఠశాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ 28 సెప్టెంబర్ (జనంసాక్షి):** పాఠశాలలు బాగుంటేనే విద్యార్థులు చదువులో రాణిస్తారని ముఖ్యంగా తరగతి గదులు బాగుండాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో ఆదివారం ఆయన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అదేవిధంగా HMDA నిధులనుంచి విడుదలైన ఏడు కోట్ల ఐదు లక్షల రూపాయలతో పాఠశాల గదులు పాత జాతీయ రహదారిపై ఐమాక్స్ లైట్ల పనులకు శంకుస్థాపన కూడా చేసినట్లు అని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో HMDA నిధులనుంచి పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి 2 కోట్ల 5లక్షల రూపాయలతో భూమి పూజ నిర్వహించారు , అనంతరం అయ్యప్ప స్వామి టెంపుల్ విజయ లక్ష్మీ దగ్గర పాత జాతీయ రహదారిపై విద్యుత్ దీపాల పనుల కార్యక్రమన్ని స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగా నరసింహ , హరినత్ రెడ్డి , సుదర్శన్ గౌడ్ , మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ , కుమార స్వామి గౌడ్ , చంద్రపాల్ రెడ్డి , నందిగామ మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో

**మొయినాబాద్ 28 సెప్టెంబర్ (జనంసాక్షి):** మొయినాబాద్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ విముక్తి కోసం స్వేచ్ఛ స్వాతంత్రం కోసం 23ఏళ్ల ప్రాయంలోనే ఉరికొయ్యకు ప్రాణాలర్పించిన వీర కిశోరం భగత్సింగ్ అని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భగత్ సింగ్ ఆలోచనలకు విరుద్ధంగా మతోన్మాద విధానాలతో తినే తిండి కట్టే బట్టలపై ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. భగత్ సింగ్ జయంతి వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు, చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు ప్రశాంత్, ఇర్ఫాన్, అంకుష్, విష్ణు గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భగత్సింగ్ 118వ జయంతి

- భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్లా

**యాచారం, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిద్దామని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అల్లంపల్లి జంగయ్య, ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ కుమార్ లు అన్నారు. భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా మాల్ కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల ప్రాయంలోనే ఉరి కొయ్యకు ప్రాణాలర్పించిన వీర కిషోరం భగత్ సింగ్ అని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భగత్ సింగ్ ఆలోచనలకు విరుద్ధం గా మతోన్మాద విధానాలతో తినే తిండి, కట్టే బట్టపై ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. భగత్సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వ హించాలని డిమాండ్ చేశారు.



## ఆరుట్ల మోడల్ స్కూల్ విద్యార్థుల ఇంటర్న్షిప్




**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 28(జనంసాక్షి):** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇరవై ఐదు మంది విద్యార్థులు వృత్తి విద్య లో భాగంగా రిటైల్ ట్రేడ్ సంబందించిన ఇంటర్న్షిప్ ని పర్యవేక్షించిన ప్రిన్సిపాల్ సుప్రియ మరియు ఇండస్ ఏజెన్సీ కో-ఆర్డినేటర్ అభిషేక్ రెడ్డి ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి పది రోజుల ఇంటర్న్షిప్ చేస్తే మీకు జీవితంలో చాలా ఉపయోగ పడుతుందని అలాగే భవిష్యత్ లో మేము నిర్వహించే జాబ్ మేళాలో మీకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ సుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు దసరా సెలవుల్లో పది రోజుల పాటు మా విద్యార్థులు ఇబ్రహీంపట్నం లోని ప్రముఖ వ్యాపారి చింతల నరసింహ ఇంపారాడైస్ షాపింగ్ మాల్ లో ఇంటర్న్షిప్ చేస్తున్నారు అని వివరించారు.దీని వల్ల విద్యార్థులకు ప్రయోగా పూర్వక జ్ఞానం వస్తుందన్నారు. అలాగే విద్యార్థులకు నిజ జీవితంలో సొంతంగా నిలబడేందుకు ఉపయోగ పడుతుందని,విద్యార్థులు ఈ ఇంటర్న్షిప్ ను సద్వినియోగం చేసుకోవాలని,ఇట్లాంటి చక్కటి అవకాశం విద్యార్థులకు కల్పించిన సమగ్ర శిక్ష కు, ప్రభుత్వానికి వొకేషనల్ టీచర్ మెండు రాజవర్ధన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# నేడు నందిగామకు పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి రాక

- నేడుచాకలిదాని గుట్ట తండాలో పర్యటించనున్న పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి , ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్ సుఖ్జిందర్ సింగ్ రంధావాలి



**నందిగామ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** సోమ వారం ఉదయం 9 గంటలకు గంటలకు నందిగామ మండలం లోని చాకలిదాని గుట్ట తండాలో పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావాలి గారు పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో పాటు సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు,ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డిపాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా సుఖ్జిందర్ సింగ్ రంధావా గారు తండాలో పర్యటించడమే కాకుండా వాసులతో సమావేశం కానున్నారు.

## భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలోని పోచమ్మ కాలనీలోని దేవి నవరాత్రులలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి. అల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్ శ్వేతా రవికాంత్ రెడ్డి, జయలక్ష్మి , సంగీత ఈ సుజాత సి బీరప్ప తదితరులు పాల్గొన్నారు. బిజెఎంసి లో.... నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు మహా చండీ ,గౌరీదేవి పూజలు పురస్కరించుకొని తిరుమల హిల్స్ కాలనీలో సామూహిక చండీయాగం కాలనీవాసులు సామూహికంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు హరీష్ గౌడ్, సంజీవ్, ప్రధాన కార్యదర్శి రత్నాకర్, వెంకటేష్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్ లో... శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా రాజేంద్రనగర్ లోని శాంతినగర్ బస్తీలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, బస్తీ పెద్దలు, నాగేష్ పై చిన్మయానంద స్వామి,ఈ వేణుగోపాల్ పాల్గొన్నారు.



## భగత్ సింగ్ కమ్యూనిజం స్ఫూర్తితోనే విప్లవకారుడిగా తయారయ్యాడు.. ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** విప్లవ వీరుడు భగత్ సింగ్ కమ్యూనిజం ఇచ్చిన స్ఫూర్తితోనే విప్లవకారుడుగా తయారయ్యాడని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 118 వ జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్గం నగర్ ,జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో గల భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో భగత్ సింగ్ పాత్ర చిరస్మరణీయమన్నారు. కేవలం ఒక కాంగ్రెస్ వారు మాత్రమే పోరాటం చేస్తే స్వాతంత్రం రాదని విద్యార్థులు ,యువకులు అందరూ ఉద్యమంలో పాల్గొనాలని కమ్యూనిస్టు లు ఇచ్చిన పిలుపు అందుకుని విప్లవ కారునిగా ఎదిగిన భగత్ సింగ్ సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారు అన్నారు. క్షమాభిక్ష కోరితే మరణశిక్ష రద్దయ్యే అవకాశం ఉన్నప్పటికీ తాను బ్రిటిష్ వారు ముందు తలవంచనని ఉరికొయ్యలు ఎక్కిన గొప్ప పోరాట యోధుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యువజన విభాగం కార్యదర్శి వెంకటేష్, మండల కార్యదర్శి స్వామి, మాజీ కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శులు సహదేవ్ రెడ్డి, వెంకటేష్, నరసింహారెడ్డి, జంబు, శ్రీనివాస్ చారి, అశోక్ రెడ్డి, నరసింహులు, నగేష్ చారి, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో దుర్గామాత అమ్మవారు



**యాచారం, సెప్టెంబర్ 28(జనంసాక్షి):** దుర్గా దేవి శరన్నవరాత్రుల భాగంగా యాచారం మండల కేంద్రం లోని సాయి మందిరం ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. కుటుంబ సభ్యుల తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన విషం శెట్టి రాజయ్య గుప్తా కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు విషం శెట్టి సంతోష్ గుప్తా, ఉప్పల్ భాస్కర్ గుప్తా, గ్రామస్తులు వెంకటరెడ్డి బుచ్చయ్య గౌడ్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ శాకాంబరి దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

**మోమిన్ పేట సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** దేవి నవరాత్రి ఉత్సవాలు మోమిన్ పేట మండలం మోరంగపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా జరుగుతున్నాయి. గ్రామంలో ఎటు చూసిన పండగ వాతావరణంతో వీధులన్నీ కళకళ లాడుతున్నాయి.అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు.సన్నిధిలో దసరా నవరాత్రి సందర్భంగా ఏడవ రోజు శ్రీ శాకాంబరీ దేవి రూపంలో అమ్మవారిని భక్తులు ఘనంగా అలంకరణ చేశారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించడం జరిగింది. భక్తులు అమ్మవారి స్తోత్రాలతో అమ్మను పూజిస్తూ తన్మయత్వం పొందారు. అనంతరం మోమిన్ పేట మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం యాదవ్ బి కే ఆర్ అధినేత వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి శివకుమార్ యాదవ్‌లు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.అమ్మవారి సేవలో , భక్తులు పాల్గొనడం జరిగింది.



## న్యూ ఢిల్లీలో.....తెలంగాణ మట్టి పరిమళం ఒగ్గుడోలు విన్యాసం

**తాండూరు సెప్టెంబర్ 28(జనంసాక్షి):** తెలుగు స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఢిల్లీ మరియు తెలంగాణ టూరిజం సంయుక్త ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని రామ్ జాస్ కళాశాల మైదానం వేదికగా నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో తెలంగాణ మట్టి పరిమళం ఒగ్గుడోలు విన్యాసం ఆకట్టుకుంది.27.09.2025 న్యూ ఢిల్లీలోని రామ్ జాస్ కళాశాల మైదానం వేదికగా తెలుగు స్టూడెంట్ అసోసియేషన్ మరియు తెలంగాణ టూరిజం సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా మరియు తెలంగాణ స్పోర్ట్స్ హబ్బ్ ర్మన్ కొణిదెల ఉపాసన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ మట్టి పరిమళం ఒగ్గుడోలు విన్యాసం ఆతిథ్య ప్రదర్శన చేయడానికి ఢిల్లీ తెలుగు స్టూడెంట్స్ అసోసియేషన్ తరఫున చండీశ్వర ఒగ్గుకళా సేవా సమితికి ప్రత్యేక ఆహ్వానం అందింది. తెలంగాణ పూల పండుగకు ఈ మట్టి పరిమళమైన ఒగ్గుడోలు సొబగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కో చైర్మన్ ఉపాసన కొణిదల కోడే ఒగ్గులను ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ నుండి 12మంది ఒగ్గు కళాకారులు ప్రదర్శన చేయడానికి ఢిల్లీ వెళ్లగా అందులో 6మంది శ్రీ మల్లికార్జున ఒగ్గుకళా సేవ సమితి, నాందార్ పూర్ బృందం నుండి ఒగ్గుశివ,నరేష్,నవీన్,అరుణ్,మహేష్,నరేష్ ప్రదర్శన చేయడం జరిగింది.ఢిల్లీ ప్రదర్శన చేయడానికి వెళ్లినందుకు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అభినందించారు. ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన



తెలుగు స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఢిల్లీ మరియు తెలంగాణ టూరిజం వారికి డాక్టర్ ఉస్తాద్ ఒగ్గురవికి ధన్యవాదాలు తెలిపారు.6మందిలో1. కొడంగల్ నియోజకవర్గం నాందార్ పూర్ గ్రామం నుండి సందం చిట్టెమ్మ రాములు చిన్న కుమారుడు పద్మజోతి అవార్డ్ 2025 గ్రహీత ఒగ్గుశివ. 5మంది తాండూర్ నియోజకవర్గం నుండి పగిడిపల్లి గ్రామం సలేటి నర్సింలు కుమారుడు ఎస్.నరేష్,జక్కేపల్లి గ్రామం నుండి కురువ ఆశప్ప కుమారుడు కురువ నవీన్,దేవనూర్ గ్రామం నుండి కురువ శేఖర్ కుమారుడు కురువ అరుణ్ సాయి,పగిడిపల్లి గ్రామం నుండి బొడ్డు అంజిలప్ప కుమారుడు బొడ్డు మహేష్,అంతరం గ్రామం నుండి కురువ నరేష్ ఢిల్లీ ముఖ్యమంత్రి దగ్గర ప్రదర్శన చేసి అక్కడి ప్రేక్షకులను అబ్బురపరిచారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో కౌశికి దేవి పాశుపతం హెూమంలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట్ సెప్టెంబర్ 28(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు లీడర్ కొలన్ నరసింహారెడ్డి ఆయన ధర్మపత్ని పద్మమ్మ నాతో కలిసి విజయదశమి నవరాత్రుల మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఏడవ రోజు కౌశికి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రజలు అందరూ ఆయు రారోగ్యాలతో, నవగ్రహ దోషాలు తొలగించాలని అమ్మవారిని కోరుతూ ఆదివారం కౌశికి దేవి పాశుపతం హెూమం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశికి దేవి అమ్మవారు అనుగ్రహిస్తుందని కౌశికి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే ఆరోగ్యము రిత్య రోగ రుగ్మతలు తొలుగుతాయని, ఈతి బాధలు నివారణ అంకుటిత ప్రజ్ఞ కలుగునని అలాగే నవగ్రహ దోషములు తొలుగుతాయని తెలిపారు. నిజాంపేట్ లో పురాతనమైన ఎంతో మహిమగల శ్రీ కనకదుర్గ ఆలయం అమ్మవారు కోరిన కోరికలు తీర్చి అన్నింటా జయమును క చేయాలని , కోరుచూ శ్రీ కౌశకి దేవి పాసుపతం హెూమం లో పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది ని తెలిపారు . స్థానికులు పెద్ద ఎత్తున మహిళలు హెూమానికి హాజరై భక్తిశ్రద్ధలచే పూజలు, మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి , విజయదశమి నవరాత్రుల మహోత్సవ కార్యక్రమంలో



అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి ,బొర్రా అశోక్, కడియాల ఇందిరా, సూదన్ రెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తుల లు హాజరై పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కల్కోడ ప్రజలకు అండగా అయ్యుబ్ అన్సారీ

- వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణి

**వికారాబాద్ సెప్టెంబర్ 28, (జనంసాక్షి):** ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలతో మర్పల్లి మండలం కల్కోడ, రావులపల్లి గ్రామాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సందర్శించిన వికారాబాద్ జిల్లా



మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ అన్సారి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు వరదలతో నష్టపో యిన కుటుంబాలను సందర్శించామని వారి పరిస్థితి దయనీయంగా ఉంద ని నిత్యవసరాలతో పాటు నివాసాలను కోల్పోవడం బాధాకరమన్నారు, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఇట్టి విజయా లను తెలిపి నష్టపోయిన కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని, ప్రస్తుతం ఆ యొక్క కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించడం జరిగిందన్నారు, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి రైతు సోదరులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు, ప్రజలకు ఎలాంటి కష్టాలు ఎదురైనా కుల, మత, ప్రాంత విభేదాలు లేకుండా తనవంతు సహాయం ఎల్లవేళలా అందిస్తానని అయూబ్ అన్సారీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ యాదవ్, సురేష్, సురేష్ కుమార్, సొసైటీ మాజీ చైర్మన్ ఫసి, అబ్రహం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్ చరిత్ర యువతకు ఆదర్శం

- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్

**నిజాంపేట్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నెమలి సర్కిల్ దగ్గర షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ జన్మదినం పురస్కరించుకొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ భగత్ సింగ్! జ్వలించే నిప్పు కణిక, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలిట సింహస్వప్నం అని గుర్తుచేశారు. అసమానతల పై ఎగిసిపడ్డ విప్లవ పతాకం అని అన్నారు. ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్ల దొరలపై భగత్ సింగ్ చేసిన తిరుగుబాటు యావత్ దేశాన్ని అక్కర్శించింది. అని అన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయా సాధనకు పాటుపడకుండా అయన మార్గంలో నడవ కుండా మతోన్మాదనికి, మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్నారు అని అన్నారు. కనుక ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ఆశయా సాధనకు పాటుపడాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పీ. దాస్తగిరి పాల్గొన్నారు.



# ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ 233వ వారం నిత్య పూల మాల కార్యక్రమం

**ఘట్కేసర్, సెప్టెంబర్, 28 (జనంసాక్షి):** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 233 వ వారం నిత్య పూల మాల కార్యక్రమం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల రవి కుమార్ (అధ్యక్షుడు, దళిత సంక్షేమ సంఘం, తెలంగాణ) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రవికుమార్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశంలో ఉన్న ప్రతి ఒక గ్రామంలో కానీ, మండలం లో కానీ, జిల్లాలో కానీ, రాష్ట్రంలో కానీ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే తెలియని వాళ్ళు ఉండరు. అది ఆయన పోరాట కృషి ఫలితం అని తెలియజేసారు. చదువుకుంటేనే జ్ఞానం వస్తుంది, జ్ఞానం వస్తే మన హక్కులు మనం తెలుసుకొని వాటి కోసం పోరాడుతామని చెప్పారు. ప్రపంచంలో అత్యంత విగ్రహాలు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు అని చెప్పారు. అలాగే చదువుకోవాలనే కోరిక ఉన్న ప్రతి ఒక్కరికి మనం కూడా తోడు పడి చదువు చేపించి జ్ఞానవంతులు తయారు చేసి జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. ఈరోజు భారత దేశంలో మనుషులు అందరికీ సమాన హక్కులు కల్పించి, మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. అందరికీ ఓటు హక్కు కల్పించి, భారతదేశం ప్రపంచం తో పోటీ పడే స్థాయి కి తీసుకున్న ఘనత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలియజేసారు. ఇలా ప్రజలను చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. భగత్ సింగ్ ఉరిశిక్ష కు గురైనప్పుడు 'బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని నాశనం చేయండి' అని అరిచాడు అంటారు. ఈ ఉరితీత భారతీయ ప్రజల



నుంచి, ముఖ్యంగా యువకుల నుంచి బలమైన ప్రతిచర్యలను రేకెత్తించింది, చాలా మంది స్వాతంత్ర్య పోరాటంలో చేరడానికి ప్రేరేపించ బడ్డారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ గౌరవార్థం మార్చి 23 ని 'అమరవీరుల దినోత్సవం' లేదా 'షహీద్ దివాస్' లేదా 'సర్వోదయ దినోత్సవంగా పాటిస్తారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. ఈ కార్యక్రమం లో మేకల దాస్ (అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), గ్యారా వెంకటేష్, కె నర్సింగ్ రావు, కె.సత్యం, ఇరిటం శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం), మీసాల రాజేష్ కుమార్ (అద్యక్షులు, ఎస్సీ సెల్, బి ఆర్ ఎస్, పోచారం మున్సిపాలిటీ), చల్లా పురం నారాయణ, కడప రవి, బి.గణేష్ గౌడ్, ఇ.జగదీష్, టి.శ్రీరామ్, సి. ఆనంద్, సి నిఖిల్, ఇ విష్ణు, డి భరత్ కుమార్ జె.అఖిల్, డి ముఖేష్, లలిత్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్, పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్



**బోడుప్పల్ సెప్టెంబర్, 28 (జనంసాక్షి):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యం లో భగత్ సింగ్, 118వ జయంతి సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ మాట్లాడుతూ....భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది. భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయకులు,అరవింద్, శ్రీహరి,సాయి,కృపాకర్, పాల్గొన్నారు.



**కాప్రా (జనంసాక్షి): అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్ ఫేజ్:1, ఐజి కాలనీ, విద్యా మారుతి కాలనీ లోని అమ్మవారి మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.**

## ఉరి వేసుకుని యువకుడు మృతి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** ఉరి వేసుకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు , మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం షాపూర్ నగర్ లోని న్యూ లాల్ బహదూర్ నగర్ లో నివాసం ఉండే నవమోహన్ కు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు యుగందుల శరన్ దీప్ (24) సంవత్సరాలు ఆదివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్ఎంటి గ్రౌండ్ లోని చెట్ల పొదలలో ఒక యువకుడు చెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయినట్లు స్థానికులు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వద్ద లభించిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని కుటుంబ సభ్యులువెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యక్తి తమ కుమారుడేనని నిర్ధారించుకున్నారు. అయితే తమ కుమారుని చంపవలసిన అవసరం ఎవరికీ లేదని అతనికి ఎవరు శత్రువులు లేరని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరణ తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు.

## ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి




**ఘట్కేసర్, సెప్టెంబర్, 28 (జనంసాక్షి):** షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్య ంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ భగత్ సింగ్ కటౌట్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12 ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువ ప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశభక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరుప్రాయంలోనే 1931 మార్చి 23న తన సహచరు లు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాల ను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్మాన్ బేగ్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షులు హేమంత్, శబుద్దేన్, విజయ్,రేవంత్ పాల్గొన్నారు.

## హిందువుగా జీవించు హిందువునని గర్వించు



**హయత్ నగర్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ను ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హయత్ నగర్ వినాయక నగర్ కాలనీ కమిటీ హాల్ లో నిర్వహించిన విజయదశమి ఉత్సవాలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**కాప్రా , సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ లో నీ హెచ్ బి కాలనీలో ఆదివారం ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలసి నిలవాలి అర్పించారు. ఈ సందర్భంగా జంపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ మొక్కలను గడగడలాడించి అతి చిన్న వయసులోనే ఓరి కొయ్యలను ముద్దాడి దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని, నేటి యువత అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూస రమేష్, పరమేందర్ రెడ్డి, చిన్న యాదవ్, లింగ నాయక్, శేఖర్, మహేష్, లోకేష్ బాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి ఉత్సవ



**నిజాంపేట్ సెప్టెంబర్ 28(జనంసాక్షి):** ఈ దేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రపంచంలోనే సర్వోన్నతంగా ఎదిగిన నాడు ఆర్ఎస్ఎస్ లక్ష్యం పూర్తవుతుందని తెలంగాణ సామాజిక సమరసత సంయోజక్ అఖిలభారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ జి తెలిపారు. కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని పట్టాభి రామాంజనేయ దేవస్థానంలో ప్రగతి నగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా , మేజర్ నిఖిలేష్, నెక్లెస్ అప్పాల ప్రసాద్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఏర్పడిన ఈ వంద సంవత్సరాలలో దేశం కోసం ఏమేమి చేశాము, ఇక ముందు ఏమేమి చేయాలి"అన్నది చర్చించుకోవడానికే ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని అప్పాల ప్రసాద్ జీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ పంచపరివర్తన్ విషయాలైన "కుటుంబ ప్రబోధం, సామాజిక సమరసత, పర్యావరణం, స్వదేశీ, పౌర నియమాలు బాధ్యతలు అనే ఐదు అంశాలపై వివరంగా, సోదాహరణంగా చర్చించారు . అటువంటి కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత, మన పిల్లలకు సంపాదన మాత్రమే కాకుండా సంస్కారం, విలువలు నేర్పించాలని బోధించారు.. ఈ సమా వేశా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా? మేజర్ నిఖిలేశ్ మాట్లాడుతూ సంఘ స్వయంసేవకులు దేశం కోసం నిస్వార్థంగా పని చేస్తూ దేశాన్ని 2047 నాటికి ప్రపంచంలో స్థానానికి తీసుకెళుతున్నారని పేర్కొన్నారు.

## దుర్గామాత అమ్మవారి మండపాలను సందర్శించుకున్న కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నవరాత్రుల ను పురస్కరించుకొని వెలసిన దుర్గామాత అమ్మవారి మండపాలను డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే వేడుకలలో దసరా నవరాత్రి వేడుకల కు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వహకులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మచ్చబొల్లారంలో రెడ్డి కుల సంఘ భవన నిర్మాణానికి శ్రీకారం

- సామాజిక శ్రేయస్సు కోసం కట్టుబడి పనిచేయాలి:
- ఎమ్మెల్యే మర్రి పిలుపు



**అల్వాల్, సెప్టెంబర్ 28(జనంసాక్షి):** మచ్చ బొల్లారంలో రెడ్డి కుల సంఘ భవన నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుట్టనున్నట్టు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. అల్వాల్ సర్కిల్‌లోని తోట పెంటా రెడ్డి గార్డెన్‌లో ఆదివారం పార్టీలకతీతంగా నిర్వహించిన రెడ్డి కుల సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గం ఐక్యతే అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. భవన నిర్మాణం పేద ప్రజలకు కూడా ఉపయోగపడేలా ఉండే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. భవిష్యత్తులో సామాజిక శ్రేయస్సు దిశగా మరిన్ని కార్యక్రమాలకు ఈ సమావేశం ప్రేరణ కలిగిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుమ్మడి ఆనంద్ రెడ్డి, కౌకుంట్ల శ్రీధర్ రెడ్డి, తోట దేస్వంత్ రెడ్డి, తోట రాజేందర్ రెడ్డి, సాదా ఇంద్రసేనారెడ్డి, సామల సత్తిరెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, మేట్టు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకట్ రెడ్డి, తోట నరేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మారుతి నగర్ కాలనీ నూతన అధ్యక్ష కార్యదర్శుగా బిక్షపతి, మల్లేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం



**కాప్రా, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బిక్షపతి ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఎన్నికయ్యారు. ఆదివారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకా రోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలి పారు .అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుం డా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి తాళ్ళ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు సుధన్ రెడ్డి, కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గ మాత అమ్మవారి మండపాలలో పూజలు నిర్వహించిన కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** నవరాత్రులను పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ తో కలిసి జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో లోని అమ్మవారి మండపాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యేడు ఎంతో భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న మండప నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. కుల మతాలకతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. మండప నిర్వాహకులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమాత నిమిషాంబదేవి ఆలయంలో అంగరంగవైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- మంద సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ



**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్లో ప్రసిద్ధి చెందిన శ్రీమాత నిమిషాంబదేవి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుంటున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఏడవ రోజు శ్రీమాత నిమిషాంబదేవి అమ్మవారు సర్వమంగళకారిణిగా శ్రీమహాలక్ష్మి అవతారంలో లక్ష్మీశోభతో దేదీప్యమానంగా వెలుగు దివ్వల కాంతులతో ఉజ్జ్వలంగా ప్రకాశిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కోరుకున్న కోర్కెలు తీర్చే అమ్మవారిని దర్శించుకునేందుకు వి విధ ప్రాంతాలనుంచి వేలాదిమంది భక్తులు ఆలయానికి వస్తున్నారు. భక్తుల రద్దీ బాగా ఉండటంతో అమ్మవారిని దర్శించుకునేందుకు బారులుతీరి ఉంటున్నారు. అమ్మవారిని పూజిస్తే ఆతల్లి ఐశ్వర్యాన్ని ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య ,సంతాన భాగ్యాలు ప్రసాదిస్తుందని భక్తుల వి శ్వాసం..భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయం వద్ద ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. దేవ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నిమిషాంబదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ" ' హంచారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ మంత్రి. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ప్రారంభించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ డిప్యూటి మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్. పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ. సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, బందారం నాగేశ్ గౌడ్. కొత్త రవిగౌడ్ శ్రీధర్ గౌడ్ వంటి శ్రీనివాస్. పివి.సురేశ్.తాల్క శత్రుఙ్ఞ, ధర్మానాయక్. ఉప్పరి విజయ్. చిన్నింగల వినయ్ లతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో ఇండ్లు, వ్యాపార స్థలాలు కోల్పోతున్న వారికి ప్రైవేట్ మార్కెట్ ధర చెల్లించాలి

- రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితుల సంఘం జేఏసి చైర్మన్ సతీష్ గుప్తా




**శామీర్ పేట్ ( జనంసాక్షి):** రోడ్డు విస్తరణలో ఇండ్లు, దుకాణాలు కోల్పోతున్న వారికీ ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం రేటు కట్టించి న్యాయం చెయ్యాలని జేఏసీ చైర్మన్ తేలుకుంట సతీష్ గుప్తా,డి బ్లాక్ ఇంచార్జ్ కాసుల ఈశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారంరోజు జేఏసి చైర్మన్ సతీష్ గుప్తా, కాసుల ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇండ్లు, దుకాణాలు కోల్పోతున్న బాధితలకు అండగా తూముకుంట రాజీవ్ రహ దారిపై భారి ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ధర్నా నిర్వహించడంతో కిలోమీటర్ మేర వాహనా లకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో ట్రాఫిక్ పోలీసులు వచ్చి వాహనదారులకు రోడ్డుపై అంతరాయం కల్గకుండా చేశారు.అనంతరం దుకాణ దారులు షాపులను మూసివేసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి నిరసన తెలిపారు.ఇండ్లు, దుకాణదారుల యజమానులు వారి జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ముందస్తు భయంతో స్వచ్ఛంద బంద్ కు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సతీష్ గుప్తా మాట్లాడుతూ.. గత ఏడాది నుండి హైకోర్టు లో స్టే ఉన్న ప్రభుత్వం మొన్న పత్రిక ప్రకటనలో విస్తరణకు అంత సిద్దం అని అనడంతో రోడ్డు విస్తరణ బాధితులు భయంతో అనారోగ్యంతో బాధ పడుతున్నారని సతీష్ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధితులకు అన్యాయం జరుగ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు చాలా కుటుంబాలు ప్రభుత్వం తీసుకున్న ప్రతిపాధనలతో తీవ్ర మానసిక ఆందోళనతో కొట్టు మిట్టాడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం 200 ఫీట్లకు విస్తరణని డబల్ డెక్కర్ రోడ్డు వస్తున్నందున 120 ఫీట్లకు తగ్గించి కోల్పోతున్న. బాధితులను రోడ్డున పడకుండ బాధితులకు భూమికి బదులుగా భూమిని ఇచ్చి ప్రస్తుత వ్యాపార సముదాయంలో పని చేస్తున్న, ఆస్తి కోల్పోతున్న కుటుంబాలను తగిన నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం చర్చలకు రావాలని తగిన న్యాయం చేయ్యాలని కోరారు. లేనిపక్షంలో ఇండ్లు, దుకాణంలు కోల్పోతున్న వారికీ న్యాయం జరిగేవరకు పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసుల ఈశ్వర్ గౌడ్, దయ సాగర్, సూర్య ప్రకాష్ రెడ్డి, సుభాష్ గౌడ్, నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కార్పొరేటర్



**కాప్రా, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఎస్ ఆర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, తోపాటు పలువురు ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిజెపి నేత కనుకుల రజనీకాంత్ రెడ్డి, కొల్లి మాధవి , కమలానగర్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, సీఎం రావు, సిహెచ్ మనోహర్ రావు, పెద్ది నవీన్, ఏవిఆర్ దత్తు, వి. పెంటయ్య గౌడ్, కె రామచంద్రరావు పి మాధవరావు వైఎన్. సుధాకర్ రావు, ఎం. వెంకటరెడ్డి, పి. మధుసూదన్ రెడ్డి, హేమలత, మల్క రమాదేవి, కే సుభాషిని, ఏవిఆర్ లక్ష్మి, బొజ్జ రేణుక, ఎం. రమాదేవి, అర్చన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో రథంపై ఊరేగుతున్న శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి

- గోవిందా నమస్మరణతో మారుమోగుతున్న చేవెళ్ల



**చేవెళ్ల, సెప్టెంబరు 28 (జనంసాక్షి):** గోవిందా... గోవిందా...అనే నామస్మరణతో చేవెళ్ల శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నారు మార్మోగుతుంది. దసరా బ్రహ్మోత్స వాల్లో భాగంగా చేవెళ్ల శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారి దేవాల యంలో స్వామి వారికి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిత్యపూజలతో పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు వేదపండితుల మంత్రోచ్చరణలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి 7 గంటలకు వేంకటే శ్వర స్వామివారి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకిం చేందు కుగాను మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని కోలాటాం ఆడుతు అందరిని కనువిందు చేస్తున్నారు. దీంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దేవుని తదితరులు ఉన్నారు.

## తుంకుంట పుర పాలక సంఘం పరిధిలోని ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- కమీషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి

**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని ప్రజలందరికి మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియ జేశారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణ ప్రజలకు పురపాలక సంఘ పరిధిలోని వివిధ గ్రామాలలో సంబంధిత బతుకమ్మ ఆడే ప్రాంతాలలో పురపాలక సంఘము తరపున అన్ని ఏర్పాట్లు చెయ్యడం జరుగుతుందని,ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని చెరువులు అలుగు పారుతుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. బతుకమ్మలు చెరువులో నిమజ్జనం చేసే సమయం లో ఎవరు కూడా నేరుగా నీటిలోకి దిగకూడదని మరియు ప్రతి చెరువు వద్ద మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని బతుకమ్మలు వారికి అందజేస్తే వారే నేరుగా నిమజ్జనం చేస్తారని తెలియజేశారు.ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అందుకోసం అన్ని విభాగాల అధికారులను సమన్వయంతో ఏర్పాట్లు చేయ్యడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జ్యోతి తెలిపారు.

## దోమ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానం వరించనున్న అయినాపురం ఆశన్న గౌడ్ కుటుంబం



**దోమ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** ఐనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈడిగి ఆశన్న గౌడ్ పత్రిక విలేకరుల తో మాట్లాడుతూ దోమ మండలం జడ్పీటీసీ స్థానం బీసీ మహిళాకు కేటాయించిన సందర్భంగా ఆయన మాట్లాడు తూ గౌరవ పెద్దలు రామ్మోహన్ రెడ్డి కి,సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. 42%బీసీ రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా ముఖ్యంగా దోమ బీసీ మహిళా కేటాయించటం తో తమ కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి సేవలందించడం జరిగిం దని,తమ భార్య ఈడిగి యాదమ్మ ఐనపూర్ గ్రామానికి సర్పంచ్ గా సేవలంది ంచారు.కావున గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా గ్రామం లో అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు,ఎలాంటి సేవ కార్యక్రమాలు ఐన తమ స్వంతంగా చేయడం జరిగింది.కావున పార్టీ కి ఎనలేని సేవ చేసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గెలుపుకు కూడా ,నాలుగు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో వుంటే వారి గెలుపు కు కృషి చెయ్యడం జరిగింది.కానీ రెండు సార్లు గెలవడం జరిందని, కావున ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి సేవలందించిన సందర్భంగా తమను దృష్టి లో పెట్టుకొని తమ వెంట 20 సంవత్సరాల నుంచి కూడా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంబడి ఉండి అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ అధికారం లో వున్నా, లేకున్నా తమ వెంట ఉంటు పార్టీ కి సేవాలందించడం జరిగిందని ,అపోసిషన్ లో వున్న పార్టీ లు తమ కు వ్యతిరేకంగా ఎన్నో కేసు లు పెట్టిన కూడా వాటిని ఎదుర్కొని ఎనలేని సేవలందించిన కారణంగా ఈ సారి జరగబోయే దోమ మండల జడ్పీటీసీ ఎలక్షన్ లో తమ చిన్న కోడలు అయినటువంటి కొడంగల్ రజిత గౌడ్ జడ్పీటీసీ టికెట్ కాంగ్రెస్ పార్టీ తరపున అందించాలని ,ఆశాభావం వ్యక్తం చేశా రు.తమ కోరికను మన్నించి తమకు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసి అత్యధిక మెజారిటీ తో గెలిచి ,పార్టీ కి సేవ చేస్తామని తెలియజేయడం జరిగింది.

## ఘనంగా బిజెపి నాయకులు ఎండి.ఆరిఫ్ జన్మదిన వేడుకలు

- జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో వేడుకలు నిర్వహణ



**తలకొండపల్లి సెప్టెంబర్ 28(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన భాజపా యువ నాయకులు ఎండి ఆరిఫ్ జన్మదిన వేడుకలు,వెల్జాల్ గ్రామంతో పాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం జాతీయ బిసి మాజీ కమి షన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో బిజెపి నాయకుడు ఎ.డి.ఆరీఫ్,తో కేక్ కట్ చేయించి,శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ..ఆరిఫ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు, పేదలకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ,ప్రజా జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని దీవించారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు శేఖర్ రెడ్డి, సుదర్శన్,యాదగిరి,కుత్బుద్దీన్,రవి రాథోడ్,తదితరులు ఉన్నారు.

# అచ్చంపేట జనగర్జన సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- జెండా ఊపి సభకు వెళ్తున్న వాహనాలను ప్రారంభించిన ఉప్పల వెంకటేష్
- కార్యకర్తల్లో జోష్ నింపిన ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి సెప్టెంబర్ 28(జనంసాక్షి):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహి స్తున్న జన గర్జన బహిరంగ సభకు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండలం నుంచి భారీగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ..వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తలకొండపల్లి మండలంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త లు కష్టపడి పనిచేయాలని ఆయన అన్నారు.ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,అధికార పార్టీ చేస్తున్న అక్రమాలను, నెరవేర్చని హామీలను ప్రతి గడపకు వివరించాలని పేర్కొన్నారు. కార్యకర్త లతో కలిసి నృత్యం చేసి ఫుల్ జోష్ నింపారు.జన గర్జన సభకు తరలిన మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్,నాయకులు గోపాల్ నాయక్,జ్యోతయ్య,ముజాబుర్ రహ మాన్,కోర్ర కృష్ణ నాయక్,బుచ్చిబాబు,మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,కార్యకర్తలు,నాయకులు,తదితరులు ఉన్నారు.



## సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకున్నవారికి కేంద్రం సబ్సిడీ :మేనేజర్ పవన్ చందు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా టిజిఆర్ఈడిసిఓ ఆధ్వర్యం లో సేవా పర్వ్ ఈనెల 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు జరిగే నిర్వాహణలో భాగంగా జిల్లా మేనేజర్ పవన్ చందు, అలియాబాద్ టి జిఎస్‌పిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటనారాయణ లు కేంద్ర ప్రభుత్వ పథకం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన క్రింద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ పథకం ద్వారా ఆన్ గ్రిడ్ సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహి ంచడం వల్ల గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలంగాణ రాష్ట్రం ఇంధన భద్రతను సాధించడానికి ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించడానికి సహాయపడు తుందన్నారు. క్లీన్ గ్రీన్ ఎనర్జీ ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గిం చవచ్చు ని తెలియపరిచారు. దరఖాస్తుల కోసం www.pmsuryaghar.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. స్కీం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ ఓంప్రకాష్ , అలియాబాద్,శామీర్ పేట్ విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి, ఎంపిపి రిజర్వేషన్లు ఖరారు

- బొంరాస్ పేట 11,దుద్యాల 8 ఎంపీటీసీ స్థానాలు



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగం గా జడ్పిటిసి,ఎంపిపి, ఎంపీటీసీల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు.బొంరాస్ పేట మండల పరిధి లోని 11 ఎంపీటీసీ స్థానాలకు అధికా రులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. బొంరాస్ పేట జనరల్,ఏర్పుమళ్ళ బీసీ(జనరల్),రేగడిమైలారం ఎస్టీ (మహిళ),కొత్తూరు ఎస్టీ(జనరల్),ఎన్కేపల్లి బీసీ(జనరల్),సాలిండాపూర్ బీసీ(మహిళ), బురాన్ పూర్ ఎస్టీ(మహిళ),చౌదర్పల్లి ఎస్సి(జనరల్), తుంకిమెట్ల ఎస్టీ (జనరల్),మెట్లకుంట బీసీ(మహిళ),బాపల్లితండా బీసీ(జనరల్) స్థానా లు ఖరారు అయ్యాయి.జడ్పీటీసీ స్థానం జనరల్(మహిళ)గా,ఎంపిపి స్థానం జనరల్ గా ఖరారు చేశారు.దుద్యాల మండలంలోని 8 ఎంపీ టీసీ స్థానాలకు అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు.చిల్ముల్ మైలారం ఎస్టీ(జనరల్), కుదురుమళ్ళ బీసీ(మహిళ), దుద్యాల-1 జనరల్( మహిళ),దుద్యాల-2 బీసీ(జనరల్), హకీంపేట్ బీసీ(జనరల్), గౌరారం జనరల్, పోలేపల్లి ఎస్సి(జనరల్),లగచర్ల జనరల్ గా ఖరారు చేశారు .జడ్పీటీసీ స్థానం బీసీ(మహిళ) కు కేటాయించగా ఎంపిపి స్థానాన్ని బీసీ(మహిళ) కు ఖరారు చేయడం జరిగింది...

## బొంరాస్ పేట మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- గౌరవ అధ్యక్షుడిగా వెంకట్ రాములు గౌడ్
- అధ్యక్షుడిగా మొగులయ్య గౌడ్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆదివారం గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .మండల గౌరవ అధ్యక్షుడిగా ఏర్పుమల్ల గ్రామానికి చెందిన వెంకట్ రాములు గౌడ్,మండల అధ్యక్షుడిగా జనకంపల్లికి చెందిన మొగులయ్య గౌడ్,ఉపాధ్యక్షులుగా బొంరాస్ పేటకు చెందిన రవి గౌడ్,వడిచర్లకు చెందిన నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుమళ్ళకు చెందిన శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా బురాన్ పూర్ కు చెందిన సుదర్శన్ గౌడ్, కార్యదర్శిగా మెట్లకుంటకు చెందిన వెంకటయ్య గౌడ్, సలహాదారులుగా బురాన్ పూర్ కు చెందిన ప్రకాష్ గౌడ్,రేగడి మైలారంకు చెందిన శ్యామలయ్య గౌడ్ తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

## వయసులోనే ఉరి తాడును ముద్దాడిన గొప్ప యోధుడు విప్లవకారుడు భగత్ సింగ్

**చేవెళ్ల, సెప్టెంబరు 28 (జనంసాక్షి):** భారతమాత సంకెళ్ల విముక్తి కోసం చిన్న వయసులోనే ఉరి తాడును ముద్దాడిన గొప్ప యోధుడు విప్లవకారుడు భగత్ సింగ్ అని బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడు అనంత్రెడ్డి అన్నారు. భగత్సింగ్ జయంతి సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో భగత్సింగ్ విగ్రహానికి ఘనంగా పూలమాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంకోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ గౌరవాన్ని మెలగాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పిం చిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.





# "బతుకమ్మ"కు ప్రాణం

ఒకప్పుడు ఆక్రమణలతో సగమైన ఈ బతుకమ్మ కుంట హైడ్రా వచ్చాక తిరిగి పునరుజ్జీవనం పోసుకుంది. 7కోట్ల40 లక్షల రూపాయలతో బతుకమ్మ కుంట సుందరీకరణ చేపట్టింది రాష్ట్రప్రభుత్వం. 5 ఎకరాల 15 గుంటల స్థలంలో బతుకమ్మ కుంట పేరుతో వర్టికల్ గార్డెన్ ఏర్పాటు చేశారు అధికారులు. ఇన్ లెట్, ఔట్ లెట్, దీంతోపాటు చుట్టూ వాక్ వే, వాక్ వే చుట్టూ చెట్లు నాటి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు అధికారులు. చిల్డ్రన్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ ఏర్పాటుతో అందరిని ఆకర్షిస్తోంది. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్క, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, మల్ రెడ్డి రంగా రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్ , కలెక్టర్ దాసరి హరిచందన, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

### హైడ్రా పని తీరును చాటి చెబుతున్న గీతం

**సీఎం చేతుల మీదుగా హైడ్రా పాట ఆవిష్కరణ**

హైడ్రా కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన పాట బతుకమ్మకుంట వద్ద మారు మోగింది. ఆదివారం బతుకమ్మకుంట ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాటను విడుదల చేశారు. భూ కబ్జాదారుల భరతం పడుతూ హైడ్రా చేపడుతున్న చర్యలను ఈ పాట కళ్లకు కడుతోంది. నగర భవిష్యత్తుకు బాటలు వేసేలా చేపడుతున్న చర్యలను ఈ గీతం వివరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో హైడ్రా చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు అద్దం పట్టింది.





## ఘనంగా శ్రీ చండీ దేవత పూజ, పారాయణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :**
శరన్నవరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏడో రోజు శ్రీ చండీ దేవత పూజ, పారాయణ కార్యక్రమం రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ప్రైవేట్ సెక్రటరీ సోమరాజు ఇంటి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ విచ్చేసి పూజా కార్యక్రమాలు చేశారు.



# జలమండలిలో బతుకమ్మ సంబురాలు

**ఖైరతాబాద్,సెప్టెంబర్ 28(జనం సాక్షి):**
జలమండలిలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకొన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సంబురాల్లో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. బతుకమ్మను పేర్చి దాని చుట్టూ ఆడిపాడుతూ ఉల్లాసంగా గడిపారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఆధ్వర్యంలో బతుకమ్మ పేర్చడంలో బోర్డు మహిళా ఉద్యోగులకు పోటీ నిర్వహించారు. ఈ పోటీలో అందమైన బతుకమ్మ పేర్చిన పీఅండ్ఏ వింగ్ మహిళలు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ పోటీలో అందమైన బతుకమ్మ తాయారు చేసి మొదటి బహుమతి గెలుచుకున్న పీఅండ్ఏ వింగ్ ఉద్యోగులను పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఅండ్ఏ జీఎం సరస్వతి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## దేవి శరన్ నవరాత్రి ఉత్సవాల ముఖ్య అతిధులుగా హాజరైన చామకూర మల్లారెడ్డి



**ఘట్కేసర్, సెప్టెంబర్, 28 (జనం సాక్షి):** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం నియోజకవర్గం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మంటపాన్ని సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శనం చేసుకున్న మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి. అనంతరం ఆయన మండపం దగ్గర ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని భక్తులకు వడ్డించడం జరిగింది. ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరణ్ నవరాత్రి ఉత్సవాలు, అన్నప్రసాద కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిధులు చామకూర మల్లారెడ్డి తో పాటు, మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యువ నాయకులు సామల సందీప్ రెడ్డి, కొమ్ము ప్రశాంత్ తదితర బి ఆర్ ఎస్ నాయకులు,అశేష భక్త ప్రజానీకం ఈ కార్యక్రమములో పాల్గొని అన్నప్రసాదం పుచ్చుకొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.



## బోక్కా విష్ణువర్ధన్ రెడ్డీ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేయించిన మాజీ మంత్రి

**ఘట్కేసర్, సెప్టెంబర్, 28 (జనం సాక్షి):**
శనివారం మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మన్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు బోక్కా విష్ణువర్ధన్ రెడ్డీ జన్మదినం సందర్భంగా అతని చేత కేకు కట్ చేయించిన మాజీ మంత్రి , మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పలువుల మాధవ్ రెడ్డి తధితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం భారత్ ఫ్యూచర్ సిటీ

- ప్రపంచ దేశాలు ఫ్యూచర్ సిటీ వైపు చూడాలి
- ఫ్యూచర్ కోసమే భారత్ ఫ్యూచర్ సిటీ
- ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు
- ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్
- ప్రపంచ వ్యాపార కేంద్రంగా ఫ్యూచర్ సిటీ... సీఎం రేవంత్ రెడ్డి



**మహేశ్వరం,సెప్టెంబర్ 28(జనం సాక్షి):**
భవిష్యత్ తరాల కోసం భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి ఆధునాతనమైన హంగులతో నిర్మాణం చేపడుతున్నామన్నారు.ప్రపంచ దేశాల చూపు భారత్ ఫ్యూచర్ సిటీ వైపు చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్కాన్ పేట్ గ్రామంలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనానికి, కొంగరకాలన్ నుంచి ఆమనగల్ వరకు 45 కిలోమీటర్లు నిర్మించనున్న 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకు మంత్రులు భట్టి విక్రమార్క,శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ తో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ దేశాల చూపు ఫ్యూచర్ సిటీ వైపు చూడాలన్నారు.భవిష్యత్ తరాల ఫ్యూచర్ కోసం నిర్మాణం భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేస్తామన్నారు.ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ వస్తుందన్నారు.ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాట్లు చేస్తామన్నారు.మాజీ ముఖ్యమంత్రి నుంచి మంచిని నేర్చుకోవాలన్నారు.రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలో ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఫ్యూచర్ సిటీని మరో గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తుందన్నారు. రైతులవ్వరు కూడా అధైర్యపడవద్దన్నారు.రైతులకు ప్రభుత్వం సముచిత న్యాయం చేస్తుందన్నారు.రైతుల ఎవ్వరు కూడా కోర్టులకు వెళ్ళొద్దన్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం,స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ పనులను పరిశీలించడానికి మంత్రులు భట్టి విక్రమార్క,శ్రీధర్ బాబు నెలలో నాలుగు సార్లు వచ్చి అభివృద్ధి పనులను చూస్తారన్నారు. సింగరేణికి 10 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు భట్టి విక్రమార్కను,శ్రీధర్ బాబుకు సూచించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి,బొక్క జంగారెడ్డి,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహేశ్వరం నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ ఖాన్ పేటలో ఆదివారం ఉదయం భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనంలో గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.



# రిజర్వేషన్ ఖరారు కావడంతో అయోమయంలో ఆశావహులు

## త్వరలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం

**తలకొండపల్లి సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :**
గత కొంతకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే తరణం ఆసన్నమైంది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోసం స్పీడ్ గా ముందుకెళ్తుంది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఏకంగా జీవో 9,ను తీసుకువచ్చింది.స్థానిక సంస్థలు (జెడ్పిటిసి.ఎంపీపీ)కి రిజర్వేషన్లు ప్రక్రియ కూడా పూర్తి చేసింది.దీంతో స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పుతో ఆశావా హవుల్లో ఆందోళన నెలకొంది.రిజర్వేషన్ల మార్పుతో నాయకులు అను కున్నది ఒక్కటి అయిందొక్కటి అనే ఆందోళనలో ఉన్నారు. అధికార పార్టీ(కాంగ్రెస్) నాయకులు గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో పలు కార్యక్రమలను సొంత నిధులతో చేపట్టారు. గ్రామాలలో పలు శు భకార్యాలకు,దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాలు అందజేయడంతో పాటు ఆయా కుటుంబాలకు ఆపదలో భరోసనిస్తూ తామున్నా మంటూ ప్రజలతో మమేకమ య్యారు. వారితో కలివిడిగా ఉంటూ ఫోటోలు దిగి సింపతిని కూడ గట్టుకున్నారు.రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఆశలన్నీ అడి యాశలు అయ్యాయి. ఇన్నేళ్లు ప్రజలకు పెట్టిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరు అయినట్లేనని బాధపడు తున్నారు. రిజర్వేషన్లపై తాము పెట్టుకున్న ఆశలు ఆవిరైపోయాయని ఆశావాహుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అధికార పార్టీ నాయకులు,గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన పదేళ్ల రిజర్వేషన్ కొనసాగుతుందని నాయకులు గ్రామాల్లో సందడి చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు.ఇప్పటికే ప్రభుత్వం అధికారిక ప్రకటనపై ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.భారత రాజ్యాంగం ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదన్నారు.కానీ రిజర్వేషన్ మొత్తం 69 శాతం పైగా ఉన్నందున రిజర్వేషన్లు పాత పద్ధతిలోనే కొనసాగుతాయని ఆశావా హులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా నాయకుల మధ్య గందరగోళం నెలకొంది..




**తలకొండపల్లి మండల స్థానిక సంస్థల రిజర్వేషన్ ఖరారు.**

తలకొండపల్లి జెడ్పిటిసి బీసీ జనరల్‌కు కేటాయించారు. తలకొండ పల్లి ఎంపీపీ ఎస్టీ జనరల్ కు కేటాయించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్ తెలిపారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో తోటకూర వజ్రేష్ యాదవ్





ఘట్కేసర్, సెప్టెంబర్, 28 (జనం సాక్షి):
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయిక పత్రిక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచ్ జన చైతన్య సేవా సమితి వ్యవస్థాపకుడు అబ్బసాని యాదగిరి యాదవ్. బతుకమ్మ పండుగ సందర్భంగా ఘట్కేసర్ గురుకుల కళాశాల మైదానంలో అబ్బసాని యాదగిరి యాదవ్ నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. బి -బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్ , మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా మహిళలు అందరూ ఏకమై భక్తి శ్రద్ధలతో రంగు రంగుల పూలను పూజించే సంప్రదాయ పండుగ ఈ బతుకమ్మ పండుగ ప్రకృతిని, పూలను, స్త్రీ శక్తిని ఆరాధించే మన తెలంగాణ ఆత్మగౌరవ పండుగ %-% బతుకమ్మ.
అందరం కలిసి పూలతో ఆడి, పాటలు పాడి, ఆనందంతో జరుపుకుందాం..
అనంతరం సహచర మహిళలతో కలిసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆట పాటల అలరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అని ఆ అమ్మవారిని మనసారా వేడుకుంటున్నాను..అబ్బసాని యాదగిరి యాదవ్ తెలపడం జరిగింది. ఈ బతుకమ్మ వేడుకల్లో ఘట్కేసర్ సీఐ బాలస్వామి, ఎస్సై ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కోమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, బేతాల్ నర్సింగ్ రావు, కుతాడి రవీందర్, జె సి ఎస్ ఎస్ అధ్యక్షులు అంకం రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి సారా శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రటరీ శివరాత్రి సురేష్, మాజీ ఎంపీటీసీ పొట్ల చెరువు మంగ శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్,మాజీ సహకార బ్యాంకు డైరెక్టర్ కొంతం అంజిరెడ్డి, సారా శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి, కోరుబోతు నాగరాజు, గాజులు వీరేందర్ యాదవ్, రామరాజు, కేశవపట్నం ఆంజనేయులు, అబ్బసాని పొనయ్య యాదవ్, శశిధరన్, నాగభూషణం చారి,దంతాల అనిల్ కుమార్,రాజ బోయిన రాంచదర్, నాంపల్లి సంతోష్, బర్ల సహాదేవ్ ముదిరాజ్,అబ్బసాని ప్రవీణ్ యాదవ్, మామిడ్ల రమేష్, మనుక కుమార్, సాయిరాం, అబ్బసాని బాను యాదవ్,మహిళా సంఘాలు, యువ జన సంఘం సభ్యులు పత్రిక మిత్రులు, పోలీస్ సిబ్బంది సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# నిరాశ్రయులు, సంచార జాతులకు అన్నదానం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి)
హైదరాబాద్ నగరంలో వాహనంలో సంచరిస్తూ వివిధ ప్రాంతాలలో ఫుట్ పాత్ ల మీద ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి 285వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది స్కై ఫౌండేషన్. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవాసభ్యులు ఇఫ్రాన్ తదితరులు పాల్గొన్నారు.











